క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధికి కృషి

సంస్థాన్ నారాయణపురం: గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ గుత్త ఉమాదేవి అన్నారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో రూ.2లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల భిక్షపతి, ఎంపీటీసీ యాదయ్య, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, వెనుముల జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

మోటకొండూర్: అకాల వర్షం కారణంగా మండలంలోని మాటూర్, అమ్మనబోలు గ్రామాల్లో తడిసిన ధాన్యాన్ని, పంట పొలాలను సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్‌గౌడ్, ఎంపీపీ పైళ్ల ఇందిర, వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, మల్లేష్‌గౌడ్, బీస కృష్ణంరాజుగౌడ్, స్వప్నస్కైలాబ్‌రెడ్డి, మల్లేష్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో శ్రీ మార్కండేయ పద్మశాలి అనువంశిక సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా చిరందాసు ధనుంజయ, అధ్యక్షుడిగా గోశిక స్వామి, ఉపాధ్యక్షులుగా తడక సురేఖ, గోశిక పురుషోత్తం, ప్రధానకార్యదర్శిగా గుర్రం నర్సింహ, సహాయకార్యదర్శిగా జెల్ల రమేష్, కోశాధికారిగా గోశిక భిక్షపతి, సభ్యులుగా రవి, సత్తయ్య, శ్రీనివాస్, మహిళా సంఘం సభ్యురాలిగా బడుగు సావిత్రి, లీగల్ అడ్వైజర్‌గా బాల్యం వెంకటా చలపతి, గౌరవ సలహాదారులుగా కర్నాటి శంకరయ్య, గోశిక సత్యనారాయణ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కందగట్ల భిక్షపతి, ధనుంజయ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామకమిటీ..

రామన్నపేట : మండలంలోని ఉత్తటూరు గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతుల మత్స్యగిరి, ఉపాధ్యక్షుడిగా పానుగోటి వెంకటేశ్వర్‌రావు, కోళ్ల పురుషోత్తం, నూనె అంజయ్య, ప్రధానకార్యదర్శిగా రంగినేని నర్సింహరావును ఎన్నికయ్యారు. యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా మంద నిఖిల్, ఉపాధ్యక్షుడిగా నూకల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా దాసరి ఉపేందర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో క్రిష్ణయ్య, గణేష్, రాజేష్, దాసరి లింగయ్య, జంగిలి శ్రీను, క్రిష్ణయ్య, కోళ్ల రమేష్, గ్యార నరేష్, అనిల్, సిద్దార్థ పాల్గొన్నారు.

ఈద్గా ఏర్పాటుకు భూమి కేటాయించాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలో ఈద్గా ఏర్పాటు కోసం వక్ఫ్‌బోర్డు భూమి కేటాయించాలని కోరుతూ వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ సోమవారం కలెక్టర్ ఏట నాగేశ్వరచారికి వినతి పత్రం అందజేశారు. భువనగిరి పట్టణంలోని ఈద్గాలో స్థలం సరిపోకపోవడంతో ప్రార్థనలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయినివాస్, వాహేద్, రాఖేష్, నవీన్, వసీం ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

భువనగిరి : షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని నందనం గ్రామంలో జరిగింది. స్థానికులు, ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మొలుగు రాములు నివాసంలో రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో ఆకస్మికంగా మంటలు వ్యాపించాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మంటలార్పారు. ఇంటి పైకప్పు పూర్తి దెబ్బతినడంతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

యాదగిరిగుట్ట రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో యాదగిరిగుట్ట, రాజాపేట క్లస్టర్ స్థాయి సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్యామల, ఎంపీడీఓలు ప్రభాకర్‌రెడ్డి, జ్ఞాన ప్రకాష్ రెడ్డి, ఎంపీఓలు చంద్రశేఖర్, దినకర్,ఏపీఓ ఎర్ర నారాయణ, ఈసీలు రాజశేఖర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా వీరేశ్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కంకణాలగూడెం ఉప సర్పంచ్ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఉప సర్పంచ్ పదవికి 1వ వార్డు సభ్యురాలు సిరిపంగి రజిత, 5వ వార్డు సభ్యుడు పాలెం వీరేష్ పోటీలో నిలిచారు.8 ఓట్లకు గాను ఐదుగురు మద్దతు తెలపడంతో వీరేష్ ఉప సర్పంచ్‌గా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. గతంలో ఉపసర్పంచ్‌గా ఉన్న కడ్తాల కృష్ణను అవిశ్వాస తీర్మాణంలో తొలగించడంతో ఎన్నిక అనివార్యమైంది.

న్యూడెమోక్రసీకి రాజీనామా

చౌటుప్పల్ : పార్టీలో నిర్మాణ, ఆర్థిక అరాచకం, వ్యక్తిగత పోకడలు, నాయకత్వ నియంతృత్వాలు పెచ్చుమీరడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ(చంద్రన్న) పార్టీ నాయకులు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాయితీగా పని చేసే వ్యక్తులను పార్టీ నుంచి సాగనంపే చర్యలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో ఆచ్యుతరామారావు, రాంరెడ్డి, కె.అనంతరెడ్డి, రవి, బాల మల్లేష్, అంజయ్య, చంద్రయ్య, వరలక్ష్మీ, యాదయ్య, మల్లేష్, అబ్బయ్య, సత్యనారాయణ, ఇందిర, స్వామి, ముత్యాలు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత


యాదగిరిగుట్ట రూరల్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్


సంస్థాన్ నారాయణపురం: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట రూరల్: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని మైలార్‌గూడెం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, సర్పంచ్ కాదూరి రజిత, ఎంపీటీసీ రేపాక మౌనిక తదితరులు పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

మోటకొండూర్: రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చామాపూర్, ఇక్కుర్తి, దిలావర్‌పూర్, కాటేపల్లి, కదిరేణిగూడెంతో కొండాపూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగులగాని మల్లేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, ఎగ్గిడి బాలయ్య, చామకూర అమరేందర్‌రెడ్డి, బాయమ్మ, మంత్రి రాజు, మమత, పాండు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సర్వేల్, పుట్టపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, సర్పంచ్ సామల భాస్కర్, ఎంపీటీసీ మర్రి వసంత, గుజ్జ పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి , వైస్ చైర్మన్ చెన్నోజు బ్రహ్మచారి, వర్కాల చంద్రశేఖర్, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, ఆడేపు పరదేశి, చుక్క గాలయ్య, యాదవరెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఉమారాణి పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆలేరురూరల్ : రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సింగిల్ విండో చైర్మన్ మొగులగాని మల్లేశం అన్నారు. మండలంలోని మంతపురి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ పారిపల్లి లావణ్య నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చంద్రకళమురహరి, డైరెక్టర్లు కూళ్ల సిద్దులు, మల్లేషం, పేరపు రాములు, కందుల శంకర్ చెక్క సూర్యం, సంపత్, ఎల్లేష్, మహేష్, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. సోమవారం మండలంలోని ఆత్మకూరు(ఎం), మొరిపిరాల ఐకేపీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ యాస కవిత, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతు సమితి జిల్లా సభ్యులు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, యాస ఇంద్రారెడ్డి, తహసీల్దార్ జయమ్మ, ఎంపీడీఓ బందారు యాదగిరి, ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి, పంతంగి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బాతరాజు సత్యం, ముద్దం సుమిత్రసత్తయ్య, పెద్దిటి హేమలతచంద్రారెడ్డి, ఎంపీటీసీ బోయ ఇందిరసంజీవ, సీఈఓ రమేష్, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, సాయిలు, వెంకటయ్య, దుబ్బాక శశిధర్‌రెడ్డి, బొడ్డు పద్మ తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం పోచంపల్లి, నారాయణగిరి, కనుముకుల, దంతూర్, జిబ్లక్‌పల్లి, దోతిగూడెం గ్రామాల్లో పీఏసీఎస్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం నీరజ సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచ్‌లు కోట అంజిరెడ్డి, బొడిగె శంకరయ్య, లింగస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, పగిళ్ల సుధాకర్ రెడ్డి, చంద్రంయాదవ్, మహేశ్, ఆర్ల లింగస్వామి, సామల మల్లారెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

రామన్నపేట : ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు ముత్యాల సుజాత, యాదాసు కవిత, ఎంపీటీసీ గాదె పారిజాత అన్నారు. సోమవారం నీర్నెముల, మునిపంపుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గన్నెబోయిన విజయభాస్కర్, పద్మారెడ్డి, కూనూరు నవీన్, సుర్వి సతీష్, ఆవుల నర్సింహ, బోయిని ఆనంద్, శ్రీధర్, కోటమ్మ, రవీందర్, సత్తయ్య, మల్లేష్ యాదగిరి, జగన్మోహన్ రెడ్డి, అంజయ్య, విఠల్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

వలిగొండ : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, సర్పంచులు సోలిపురం సాగర్ రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహ, ఉలిపే మల్లేశం, బొడ్డుపెల్లి ఉమా కృష్ణ, పసల అన్నామేరి శౌరి, తుమ్మల పద్మమ్మ, బోధ లక్ష్మిబాలయ్య, గాదగొని శోభారాణి వెంకటయ్య, మత్స్యగిరి, ఎంపీటీసీలు నోముల మల్లేష్, ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మోటే నర్సింహ, సామ రాం రెడ్డి,పలుసం అందసలు నర్సయ్య, ఏపీఎం జాని పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పొలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ మరిపల్లి యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, నర్సింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, మాజీ సర్పంచ్ ఎం.వీరయ్య, మల్లేష్, సీఈఓ నర్సింహా చారి పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని కొమ్మాయిపల్లి, వెల్మజాల, సీతారాంపురం, నూనెగూడెం, అంబాల, గంగాపురం, బండకొత్తపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపీపీ తాండ్ర అమరావతి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, ప్రజా ప్రతినిధులు విజితారమేష్‌రెడ్డి, సంగి బాలకృష్ణ, మలిపెద్ది మాధవి, తూనం రమేష్, భాషిరెడ్డి, దార సైదులు, గోపాల్‌దాస్ భిక్షమమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, అనిత, అలివేలు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఎం అంజయ్య, భాస్కర్, కొమురయ్య, బాలనారాయణ పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, కార్యదర్శి అంజిత్‌రావు, సూపర్‌వైజర్ రాజీవ్ కుమార్, డైరెక్టర్లు రఘునాథ్, పుండరీకం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట-లక్ష్మాపురం గ్రామాల మధ్య రూ. 3.30కోట్లు, రామన్నపేట-జైకేసారం గ్రామాల మధ్య రూ. 4.15కోట్లతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు మరమ్మతు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మిజగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సింహా రెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, మెట్టు మహేందర్‌రెడ్డి, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, బడుగు రమేష్, వేమవరం సుధీర్‌బాబు, పిట్ట క్రిష్ణారెడ్డి, పీఆర్ఏఈ బోయ గాలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మల్లేశం, రమేష్, శ్రీనివాస్, దయాకర్, రవి, మాధవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, మల్లేశం, సాయి, జాడ సంతోష్ పాల్గొన్నారు.

ఇబ్బందులకు గురిచేయొద్దు


ధాన్యాన్ని పరిశీలిస్తున్న జనగాం ఉపేందర్ రెడ్డి

ఆలేరురూరల్ : రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొల్లూరు, కొలనుపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, దశరథ, శంకరయ్య, గణేష్, భిక్షపతి, దీపిక, నాగరాజు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

భువనగిరిటౌన్ : పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భువనగిరి చెందిన చిక్క వెంకటేశ్వర్లను నియమిస్తూ సోమవారం ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా అంకం పాండు

భూదాన్‌పోచంపల్లి : అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లికి చెందిన అంకం పాండు, ఉపాధ్యక్షుడిగా మోత్కూర్‌కు చెందిన పోచం కన్నయ్య ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలగందుల రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

వంటగది నిర్మాణ పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటగది నిర్మాణ పనులకు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బూడిద సురేందర్, ప్రధానోపాధ్యాయులు రాంమోహన్, ఎస్ఎంసీ చైర్మన్ రాజు, పాండురంగం పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ అనుబంధ సంఘాల మండల కమిటీల సంయుక్త సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.కార్యక్రమంలో గొరిగె సోములు, వెంకటేశం, భిక్షం, రాము, జంపాల మహేష్, క్రిష్ణ, అంజయ్య, నర్సింహ పాల్గొన్నారు.

గొర్రె కాపరులు ఆర్థికంగా ఎదగాలి

భూదాన్‌పోచంపల్లి : గొర్రెల కాపరులు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రెండో విడత గొర్రెల పంపిణీ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, ఎంపీడీఓ బాలశంకర్, పశు వైద్యాధికారి శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకందారులకు సోమవారం పశు వైద్యాధికారి ప్రత్యూష అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

తుర్కపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లేపాటి లక్ష్మీనర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీఓకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ టీవీ బహూకరణ

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన జొన్నవాడ కృష్ణారెడ్డి సోమవారం ఎల్ఈడీ టీవీని బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవిపురుషోత్తం,ప్రధానోపాధ్యాయులు రాజు, శిరీష, నివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

రైళ్లపై దాడులు చేస్తే కఠిన చర్యలు

ఆలేరురూరల్ : రైళ్లపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సికింద్రబాద్ ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఎస్.రాములు, రైల్వే ఏఎస్సై నరసింహనాయక్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

పైళ్ల మల్లారెడ్డి కి నివాళి

వలిగొండ : మండలంలోని సుంకిశాలలో సోమవారం పైళ్ల మల్లారెడ్డి వర్ధంతిని నిర్వహించా రు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు , రాజయ్య, స్వా మి, లక్ష్మారెడ్డి, సంధ్యారాణి ఆనంద్ కుమార్ రెడ్డి, సురేందర్, సత్తిరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

శ్రీనివాస్ మృతికి సంతాపం

బీబీనగర్: పీఏసీఎస్ మాజీ చైర్మన్ కాసుల సత్యనారాయణ కుమారుడు శ్రీనివాస్(42) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్ రావు, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



రాజాపేట : పోస్టుకార్డులతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు


వలిగొండ : అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

రామన్నపేట : నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తయిన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం రామన్నపేట మండల జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నరేష్, రమేష్, ఉపేందర్, చంద్రశేఖర్, పవన్, స్వరూప, లావణ్య, శిరీష, అయ్యపరెడ్డి, రసూల్, క్రిష్ణవేణి, సుధ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్య దర్శుల సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులు నవీన్, వెంకటేష్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

తుర్కపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కా ర్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ముగ్గులు వేసి నిరసన తెలిపారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు మహేందర్, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, వెంకటేశ్, సుప్రజ, సురేశ్, లాలయ్య, కొండయ్య, మహేశ్, రోజా , బాలరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ మమత,సుభాష్, నరేష్, పాండు, జ్యోతిర్మయి, లక్ష్మి, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గంగారం, శ్రీశైలం, సువర్ణ, సంతోష , వినయ్ ఉషయ్య, దశరథ తదితరులున్నారు.

ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి చేసుకున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులు పంపించారు. కార్యక్రమంలో హరికృష్ణ, మహేందర్, మల్లేష్, కనకరాజు, శ్రీకాంత్‌రెడ్డి, సర్వర్‌నాయక్, ఇందిరా, స్వప్న, శ్రీలత, మీరా తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, గాంధీ, రాజమహేందర్ రెడ్డి, బిర్రు పవన్, ఉమేష్, చక్రిధర్, లక్ష్మణ్, స్వర్ణ, మమత, మౌనిక, సిద్ధు, నజీర్, సంపత్, జ్యోతి, దేవమణి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు తల్లం లింగయ్య, లక్ష్మీనారాయణ, రామరాజు, సాగర్‌రావు, లింగారెడ్డి, దానయ్య, ఏడుకొండలు, దశరథరెడ్డి, అలెక్స్, కరుణాదేవిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంకర్, గజం మధుసూదన్, దేప స్వరూప, కొలను క్రిష్ణవేణి, సంగీత లక్ష్మి, గంగదేవి ముత్యాలు, మల్లేష్, జగన్ మోహన్, భీష్మ, భద్రయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

మోత్కూరు : అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయక పోవడంతో ప్రకృతి విపత్కర పరిస్థితులలో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు రూ.50వేల పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చిరిగే శ్రీనివాస్, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, చొల్లేటి నరేష్, దోర్నాల హరీష్ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

అడ్డగూడూరు : మండలంలోని డీ.రేపాక , జానకీపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోన్‌రెడ్డి, సోమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని సింగారం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జామ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి విఘ్నేష్, వరమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపెల్లిలో, సంగంలోని అంగన్‌వాడీ కేంద్ర విద్యార్థులకు సోమవారం నైపుణ్యత పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పద్మమ్మ, రాంరెడ్డి,జనార్దన్ రెడ్డి, ప్రేమలత,రజిని, సరిత, సుజాత, సుధాకర్ ఉన్నారు.

కొనసాగుతున్న రామానుజాచార్యుల జయంతి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శ్రీరామానుజాచార్యులు తిరునక్షత్ర ఉత్సవాలను ఆచార్యులు వైభవంగా కొనసాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆలయంలో నిత్య పూజలు నిర్వహించిన అనంతరం ముఖ మండపంలో రామానుజులను అలంకరించి,సేవను ఊరేగించారు. దివ్య ప్రబంధ పారాయణం పఠించారు.

ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వీర నారీ ఐలమ్మ రజకుల ఆత్మగౌరవానికి ప్రతీకని ఆమె వీరోచిత పోరాట చరిత్ర భావి తరాలకు తెలిసేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎడిజర్ల భూపాల్, భరత్ కుమార్, లింగం,అనిల్, బాలకృష్ణ,జంగయ్య, పాపులు, లింగయ్య, నర్సింహ , రాములు,నగేష్ పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : ఈ నెల 30న హైదరాబాద్‌లో నిర్వహించనున్న స్వరాజ్య పాదయాత్ర బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం బీఎస్పీ మండల అధ్యక్షుడు రాకేష్ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, రాపోలు పవన్ కుమార్,నల్ల నరేందర్, మస్కు నర్సింహ, నర్సింగ్, శివ, ప్రవీణ్,స్వామి, పరుశురాం పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బొమ్మలరామారం :మండల కేంద్రంలో వైఎస్సార్ టీపీ టీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రంగాపూర్ సర్పంచ్ రామిడి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైలారం జంగయ్య, రమేష్, మైలారం బాల్‌రాజ్, రఘు, వడ్లకొండ శ్రీనివాస్, వెంకటేష్, పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్ల పంపిణీ

రాజాపేట : మండల కేంద్రంలోని శివాలయం, పుట్ట హనుమాన్ దేవాలయ కాలనీల్లో సోమవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, వీరేశం, పొట్టబత్తిని వెంకటేశం, బిర్రు లవన్, ఎక్కలదేవి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు'

గుండాల : ఆలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం గుండాల మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలను చేర్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రలోభాలకు గురి చేస్తుందనడం సిగ్గు చేటన్నారు. పీఏసీఎస్ చైర్మన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తన పదవికి రాజీనామా చేసి గెలవాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా గెలిచి నాలుగేళ్లు గడుస్తున్నా గుండాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎండీ.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, మోత్కూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీలు గడ్డమీది పాండరి, రామకృష్ణారెడ్డి, యాదలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, సైదులు, అబ్బులు పాల్గొన్నారు.

'అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు'

గుండాల : కాంగ్రెస్ నాయకులపై, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మా ట్లాడారు. ఎన్ని కుట్రలు చేసిన పీఏసీఎస్ చైర్మ న్ పదవిని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ లోకి ఒకరిద్దరు వెళితే 300 మంది చేరారని ప్రచా రం చేసుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, యాదగిరి గౌడ్, సర్పంచ్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ యాదగిరి, ఎంపీటీసీ నరేష్, అంజయ్య, నారాయణ, రవికుమార్, సత్తయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.